వృద్ధుడి ఆత్మహత్య

దండేపల్లి, డిసెంబర్ 22 : దండేపల్లి మండలంలోని గూడెం గోదావరి సమీపంలో చుంచు రాయలింగు(60) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. కుటుంబ సభ్యులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా ముల్కల్లకు చెందిన రాయలింగు బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి లక్షెట్టిపేట మండలం ఇటిక్యాలకు ఈ నెల 21న ఉదయం బయలుదేరాడు. సాయంత్రం రాయలింగుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఆచూకీ కోసం వెతకగా గూడెం గోదావరి వంతెన వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య చనిపోవడంతో తన అంగవైకల్యంతో కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టడం ఇష్టం లేక మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని కుమారుడు లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు స్పోర్ట్స్ డే

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 22 : మంచిర్యాలలోని కేంద్రీయ విద్యాలయంలో ఈ నెల 23న మూడవ స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ బదావత్ సంతోష్ హాజరవుతున్నారన్నారు.

సంతకాల పరిశీలన

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 22: మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్ గౌడ్‌పై 26మంది కౌన్సిలర్ల అందించిన తీర్మానంపై సంతకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించారు. నోటీసులు కౌన్సిలర్లు పెట్టిన సంతకాలను మున్సిపల్ సమావేశాలకు హాజరైన సందర్భంలో అటెండెన్స్ రిజిస్టర్‌లో పెట్టిన సంతకాలను పోల్చి చూశారు. ముగ్గురు కౌన్సిలర్ల సంతకాలు సరితూగక పోవడంతో వారిని పిలిపించి మాట్లాడారు. తాజా సంతకాలను సేకరించారు. ఆధార్ కార్డు ప్రతిని తీసుకున్నారు. సంతకాలు సరిపోవడంతో అందుకు సంబంధించిన రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.

దేవాపూర్ ఓరియంట్‌లో ఎన్నికలకు అడుగులు

- 29న యూనియన్లతో సమావేశానికి నోటీసు జారీ

కాసిపేట, డిసెంబర్ 22 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల కోసం అడుగులు మొదలయ్యాయి. ఈ మేరకు డిసెంబర్ 29న ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దేవాపూర్ ఓరియంట్ కంపెనీకి సంబంధించి పది యూనియన్లు తమ వివరాలతో హాజరు కావాలని డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆయా యూనియన్లకు నోటీస్ జారీ చేశారు.

తలసేమియా రోగులకు హెచ్ఎల్ఏటీ టైపింగ్ టెస్ట్

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 22 : మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో సంకల్ప్ ఫౌండేషన్ బెంగళూరు వారి సహకారంతో ఈ నెల 29న తలసేమియా, సికిల్‌సెల్, సికిల్‌తాల్ పిల్లలకు తల్లిదండ్రులకు, బంధువులకు ఉచితంగా హెచ్ఎల్ఏ టైపింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు గురువారం ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన 18 సంవత్సరాల్లోపు గల వారు హెచ్. ఎల్ఏ టైపింగ్ టెస్ట్‌కు హాజరు కావాలని కోరారు. వివరాలకు సెల్ నం. 7036222259 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డులు, జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-3 Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **JAGATHEESHAN LATHA, W/O. JAGATHEESHAN BHUWANESHWARAN** Resident of H.No. 10-12-5, Rajivgruhakalpa, Kadipikonda, Kazipet, Hanumakonda. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, జిల్లా మంచిర్యాల, జిల్లా పరిషత్ మంచిర్యాల, రెవిన్యూ మండలం మంచిర్యాల, మున్సిపాలిటీ మంచిర్యాల పరిధిలోని గల గ్రామము మంచిర్యాల, కోడు నెం. 98 కు చెందిన సర్వే నెం. 355/అ, బ్లాకు నెం. 3 లోని గల ఇంటి నెం. 3-235 కు Assessment No. 1099001039 కు సంబంధించిన స్థిరాస్తి అయిన ఆర్.సి.సి. పై కప్పు కలిగిన కట్టడపు విస్తీర్ణం: 403 చ.ఫీ.తో సహ ఖాళీ స్థల విస్తీర్ణం: 160 చ.గ.లు దీనికి సరియగు చదరపు మీటర్లు 133.77 కు సమానము అగును. ఎ.సి.సి. క్వాటర్స్ ఏరియాకు చెందినది. హద్దులు: తూర్పు: జయరాం గారి ఇల్లు, పడమర: నస్రీన్ సుల్తానా గారి ఇల్లు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: సునీల్ గారి ఇల్లు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

- శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులు
- విద్యార్థులకు గణితంపై పోటీల నిర్వహణ

మంచిర్యాల అర్బన్ : రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న డీఈవో యాదయ్య

అల్ఫోర్స్ పాఠశాలలో గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 22 : జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లా సైన్స్ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి డీఈవో యాదయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ గణితంపై మక్కువ పెంచుకున్నట్లయితే జీవితంలో అనేక సమస్యలను పరిష్కరించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ఇష్టంతో ప్రాక్టీస్ చేస్తే సులభమైన సబ్జెక్టు అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోలు చౌ దరి, శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఎంఈవో పోచయ్య, జిల్లాలోని ఎంఈవోలు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు. గణిత దినోత్సవాన్ని మంచిర్యాలలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన 100 గణిత నమూనాలు, 'రామన్న తెచ్చాడన్న - గణితమన్న', 'రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడు' అనే నాటికలు ఆలోచింపజేశాయి. విద్యార్థులు పాడిన గేయాలు ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సూర్యనగర్‌లోని రైసింగ్ సన్ పాఠశాలలో విద్యార్థులు చతురస్రాకారం, వృత్తం, త్రిభుజాకారంలో కూర్చొని గణితంపై మక్కువను చాటారు. రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్మాన్‌పాషా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాడ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.

దండేపల్లిలో..

దండేపల్లి, డిసెంబర్ 22: దండేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీరామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రాన్ని చేతులపై ముద్రించుకొని గణిత అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శంకర్‌గౌడ్, గణిత ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్, రవీందర్, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్

జన్నారం, డిసెంబర్ 22 :మండల కేంద్రంలోని సూపర్ స్లేట్స్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించగా మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో 5 వందల మంది విద్యార్థులు ప్రదర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎఫ్ ఆర్వో హఫీసొద్దీన్, స్లేట్స్ హైస్కూల్ పౌండర్ ఏనుగు సుభాష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఏనుగు రజితారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పూజ, సీబీఎస్‌ఈ స్కూల్ ప్రిన్సిపాల్ యేసు మరియ, ఎల్లం, బీట్ ఆఫీసర్ రహీం, ఉపాధ్యాయులు, కృష్ణ, కిరణ్, రాజన్న, రంజిత్, భాను చందర్, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, డిసెంబర్ 22: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో శ్రీరామనుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు లావణ్య, లత, మమత, రవళి విద్యార్థులున్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 22 : ప్రజల్లో గణితంపై అవగాహన, సానుకూల దృక్పథం పెంపొందించేందుకే జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చెన్నూర్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు, చిన్నముస్లి, లయోలా పాఠశాలల్లో మాథమెటిక్స్ డేను ఘనంగా నిర్వహించారు.

కోటపల్లిలో..

కోటపల్లి, డిసెంబర్ 22 : కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రంగవల్లులు, క్విజ్ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్ లావణ్య, వార్డెన్ సుమలత, ఉపాధ్యాయులు మమత, శ్రీనివాస్, సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, డిసెంబర్ 22: మందమర్రి మండల పరిధిలోని గద్దరాగడిలో గల గ్రీన్‌వుడ్ పాఠశాలలో విద్యార్థులు 200 గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అయూబ్, ఉపాధ్యాయురాలు ఫరీదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాసిపేట గురుకులంలో..

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 22: బెల్లంపల్లిలోని కాసిపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ టీ స్రవంతి, జేవీపీ మోహన్, గణిత ఉపాధ్యాయులు సృజన, భానేశ్, అశోక్, రవీందర్, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, డిసెంబర్ 22 : కన్నెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గణితంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 22 : నాగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

మొక్కల సంరక్షణపై అవగాహన

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 22: మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) శివ, ఎఫ్‌బీవో రవీందర్ అన్నారు. కోటపల్లి మండలంలోని అన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ అర్బన్ పార్కును సందర్శించారు. హెచ్ఎం రమేశ్, జావాద్, భానేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ టౌన్ : చిన్నముస్లి పాఠశాలలో నిర్వహించిన క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు

బెల్లంపల్లి రూరల్ : రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోటపల్లి ఆశ్రమ పాఠశాలలో..

జైపూర్ పవర్ ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగాలేవి..?

- ప్లాంట్ ఏర్పాటైంది కాంగ్రెస్ హయాంలోనే..
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌ను ప్రశ్నించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్

మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్

భీమారం, డిసెంబర్ 22 : జైపూర్, భీమారం ఉమ్మడి మండలంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలోనే జైపూర్ పవర్ ప్లాంట్ ఏర్పడిందని, అప్పుడు స్థానికులకు ఉద్యోగావకాశాలు ఎందుకు ఇవ్వలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ ప్రశ్నించారు. భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాయిస్తామని స్థానిక ఎమ్మెల్యే ఇప్పుడు చెబుతున్నాడని, భీమారం కూడా ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి 30 శాతం ఉద్యోగాలు భీమారం యువతకే ప్రకటించాలన్నారు. అప్పటి ఎమ్మెల్యే కూడా ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నాడని ఇతర నియోజకవర్గాలకు ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. ఇక్కడి యువతను ఉద్యోగాల పేరిట లేబర్ పనుల్లో పెడితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల వెంకన్న, వడ్ల కొండ కిష్టయ్య , వేణు, ఆకుదారి రాజన్న, కలగూర రమేశ్, దుర్గం లాజర్, సూరం లచ్చన్న, ఉలి రాజన్న, ఆరెపల్లి రాజబాపు తదితరులు ఉన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- ఏసీపీ సదయ్య

రికార్డులను పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

మందమర్రి, డిసెంబర్ 22: ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని పోలీసు సిబ్బందికి బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య సూచించారు. మందమర్రి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఏసీపీ సదయ్య తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్ ఏసీపీకి స్వాగతం పలుకగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్‌ను పరిశీలించి, కేసుల వివరాలు తెలుసుకొని పలు సూచనలుచేశారు.

సంఘ విద్రోహ శక్తులకు సహకరించవద్దు

వాహనాలను సీజ్ చేస్తున్న సీఐ, ఎస్ఐ

వేమనపల్లి, డిసెంబర్ 22 : సంఘ విద్రోహ శక్తులకు ఎవరూ సహకరించవద్దని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాజారాం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఇండ్లలో సోదాలు నిర్వహించి, సరైన వాహన పత్రాలు లేని 15 బైక్‌లను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేశ్, పోలీసులు పాల్గొన్నారు

జాతీయస్థాయి చెస్ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

హర్షిణిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

లక్షెట్టిపేట, డిసెంబర్ 22: పట్టణంలోని ప్రభుత్వ బాలికల గురుకులానికి చెందిన డీ.హర్షిణి జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్లో నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి అండర్-14, 17 విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 27 నుంచి తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని విద్యార్థినిని ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, పీడీ మల్లిక, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 22: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు తాళ్ల గురిజాల జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఆర్.అనూష, ఎండీ ఫరీద్ ఎంపికయ్యారని పీఈటీ ఎండీ చాంద్‌పాషా తెలిపారు. వీరిద్దరూ ఇటీవల మంచిర్యాలలో జరిగిన అండర్ -14 జోనల్ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా తరపున ఆడి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. నేటి నుంచి వరంగల్ జిల్లా తొర్రూరులో జరిగే రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు పీ మహేశ్వర్‌రెడ్డి , ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

చేపల చెరువుల నిర్మాణానికి భూమిపూజ

చెరువు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మంత్రి సురేఖ

కోటపల్లి, డిసెంబర్ 22 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న మూడు చేపల చెరువులకు కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ భూమి పూజ చేశారు. మండలంలో మొత్తం ఏడు చేపల చెరువులు మంజూరుకాగా కోటపల్లి మండలకేంద్రంలో ముగ్గురు రైతుల పంట పొలంలో చెరువు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఎంపీపీ వివరించారు. హెక్టారు భూమిలో నిర్మించనున్న చేపల చెరువు విలువ రూ.7లక్షలు కాగా ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇవ్వనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం రాజక్క, గట్టు లక్ష్మణ్ గౌడ్, పీఆర్ ఏఈ రాజశేఖర్, రైతులు కందుల వెంకటేశ్, కామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సిస్టర్లు

బాలుర పాఠశాలలో..

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 22 : పట్టణంలోని కార్మల్ కాన్వెంట్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిస్టర్ సిసిల్లీ జోస్, సిస్టర్ త్రీస, సిస్టర్ రినెట్, సిస్టర్ రిన్సీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు న్నారు.

బాలుర పాఠశాలలో..

జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ గురుపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఫాదర్ ప్రిన్స్, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్, సీనీ పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని నాగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబురాలను నిర్వహించారు. 40 మంది విద్యార్థులకు హెచ్ఎం శారద క్రిస్మస్ కానుకలను అందచేసి, స్వీట్లను తినిపించారు. ఈ కార్యక్రమానికి ఆస్నాద్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గోపాల్ హాజరయ్యారు.

చెన్నూర్ రూరల్ : నాగాపూర్ గ్రామంలో...

సింగరేణి

టీబీజీకేఎస్‌తోనే హక్కుల సాధన

మందమర్రి, డిసెంబర్ 22: సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)తోనే సాధ్యమని ఆ యూనియన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అన్నారు. సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే ఐదు గని పై శనివారం నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో తమ సంఘం గెలిచిన తర్వాత సుమారు 24 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించినట్లు తెలిపారు. గతంలో జాతీయ యూనియన్లు రద్దు చేయించిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరిట తిరిగి వారసత్వ ఉద్యోగాలను ఇప్పించిన ఘనత తమ సంఘానిదేనని ఆయన గుర్తు చేశారు. ఎప్పుడూ లేని విధంగా అనేక హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 27న సింగరేణిలో జరుగనున్న గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ రీజియన్ కార్యదర్శి ఓ.రాజశేఖర్, నాయకులు వీరారెడ్డి, సారయ్య, శేఖర్, రాంచందర్, మధుసూదన్, శ్రీకాంత్, పోలు సంపత్, వేణు, ఊదరి శ్రీకాంత్, బుక్య రమేశ్, తేజారెడ్డి, రవూఫ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో 20 కొత్త గనులు తెస్తాం

శ్రీరాంపూర్, డిసెంబర్ 22 : సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే 20 కొత్త గనులు తీసుకువస్తామని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు జే శంకర్‌రావు, కలవేణ శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఏఐటీయూసీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. జాతీయ కార్మిక సంఘంగా, ప్రభుత్వం ద్వారా కార్మికుల సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. కార్మికులకు ఇంటిస్థలం, గృహ రుణాలు అందిస్తామన్నారు. దవాఖానలను ఆధునీకరించి ఏరియాదవాఖానల్లోనే మెడికల్ బోర్డులు నిర్వహించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఐఎన్‌టీయూసీ నాయకుల నిలదీత

శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్‌టీయూసీ కోర్‌కమిటీలో చర్చించకుండా, కమిటీని పరిగణలోకి తీసుకోకుండా శ్రీరాంపూర్ ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, అతని అనుచరులను ఐఎన్‌టీయూసీలోకి ఎందుకు తీసుకున్నారని సీనియర్ ఐఎన్‌టీయూసీ సీనియర్, కోర్‌కమిటీ నాయకులు చంద్రమోహన్, రావుల అనిల్, కొలిపాక సమ్మయ్య ఐఎన్‌టీయూసీ నాయకులను నిలదీశారు. గతంలో అవినీతి ఆరోపనలు ఉన్న నాయకులను చేర్చుకోవడంతో ఐఎన్‌టీయూసీకి నష్టం జరుగుతుందని వాగ్వాదానికి దిగారు. ఈ రోజు చేరిన టీబీజీకేఎస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి భీంరావు, ఏరియా కార్యదర్శి సమ్మురాజయ్య, మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి తిరుపతిరాజు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఐరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, కొలిపాక సమ్మయ్య, సుధాకర్, రాజు, భీం రవి, సమ్మిరెడ్డి, చాట్ల అశోక్ పాల్గొన్నారు.

కార్మికుల శ్రమతోనే సింగరేణి అభివృద్ధి

శ్రీరాంపూర్, డిసెంబర్ 22 : కార్మికుల శ్రమతోనే సింగరేణి అభివృద్ధి చెందుతుందని, ఏఐటీయూసీ పోరాటాలతోనే కార్మికులకు హక్కులు సాధించుకోగలుగుతామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వీ సీతారామయ్యతో కలిసి మాట్లాడారు. రాజకీయ పార్టీల సంఘాలతో కార్మికులకు న్యాయం జరగదన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఏరియా కార్యదర్శి కొమురయ్య, పిట్ కార్యదర్శులు ఆకుల లక్ష్మణ్, ఎం సారయ్య, నాయకులు రాజూనాయక్, మల్లేశ్, సంపత్, చంద్రమోహన్, మురళీచౌదరి పాల్గొన్నారు.

అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మందమర్రి, డిసెంబర్ 22: సింగరేణి మందమర్రి ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల నాగమల్లేశ్, ఉపాధ్యక్షుడిగా గుంటి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బర్ల చంద్రశేఖర్, కోశాధికారిగా సీహెచ్. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వివిధ ఏరియాల అధ్యక్షులు కనుకుల మొండయ్య, జీవన్, రాజలింగు, రాంరెడ్డి, గోపికృష్ణ, రాజమౌళి, ఎన్.శంకరయ్య, సమ్మయ్య, రాజ్‌కుమార్, దత్తాత్రి తదితరులున్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 22: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లిలో శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. దుద్దిళ్ల మనోహర అవధాని శిష్య బృందం ఆధ్వర్యంలో ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొనగోటి రంగారావు, గోపాల్‌రావు, దెబ్బటి నాగయ్య, సిరిపురం రామన్న, కట్కూరి దేవయ్య, దుర్కి మల్లయ్య, కొక్కిరాల సత్యనారాయణరావు, దెబ్బటి రామన్న, ధర్ని శంకర్, బొలిశెట్టి బాపు, అడప పోషం, తదితరులు పాల్గొన్నారు.

25 వరకు పత్తి కొనుగోళ్లు బంద్

బెల్లంపల్లి, డిసెంబర్ 22: బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లుల వద్ద నిర్వహిస్తున్న పత్తి కొనుగోళ్లను శుక్రవారం నుంచి ఈ నెల 25 వరకు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్.భాస్కర్ తెలిపారు. తాండూర్ మండలం రేపల్లెవాడలోని శ్రీరామ కాట్స్, మహేశ్వరి జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిలువలు పేరుకుపోయి నిలువచేయడానికి స్థలం లేకపోవడంతో కొనుగోళ్లు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. రైతులు గమనించి పత్తిని జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకురావద్దని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

లక్షెట్టిపేట, డిసెంబర్ 22: పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ లక్షెట్టిపేటలోని అంబేద్కర్ చౌక్ వద్ద నాయకులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసారు. పార్లమెంట్‌పై దాడిని గురించి ప్రశ్నించినందుకు ప్రతిపక్ష పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరీఫ్, చింత అశోక్, స్వామి, రంజిత్ సింగ్, రాజు, రాందేని చిన్న వెంకటేశ్, ముఖ్రంజా, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం

కన్నెపల్లి, డిసెంబర్ 22 : మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన మోర్ల భీమయ్య అనే రైతు ఇల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో నిప్పంటున్నదని, ఫైరింజన్ వచ్చే సరికి ఇల్లు పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పత్తి అమ్మగా వచ్చిన రూ. 8.80 లక్షలు ఇంట్లో ఉంచానని, ఇంటికి నిప్పంటుకుని డబ్బులు మొత్తం కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. 11 తులాల బంగారం, 78 తులాల వెండి కాలిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరాడు. ఎస్ఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.